క్లుప్తంగా

ఈరలక్కప్ప నామినేషన్ దాఖలు



ఈరలక్కప్ప తరుఫున ఆర్ఓకు నామినేషన్ పత్రాలు అందిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మడకశిర: మడకశిర అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప సోమవారం ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ నామినేషన్ పత్రాలను ఈరలక్కప్ప తరుపున ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, మండలపల్లి సర్పంచు అశ్వత్‌లు ఆర్‌ఓ గౌరీశంకర్‌రావుకు అందించారు. అలాగే టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజు తరుపున మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తదితరులు నామినేషన్ పత్రాలు అందించారు. టీడీపీ రెబల్ అభ్యర్థిగా సునీల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థిగా రొళ్ల మండలం హెచ్‌టీ హళ్లికి చెందిన ధనరాజు నామినేషన్ వేశారు. సోమవారం మొత్తం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఆర్‌ఓ గౌరీశంకర్‌రావు తెలిపారు.

ఒక్క అవకాశం ఇవ్వండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు వేణురెడ్డి

హిందూపురం: మహిళలకు పెద్దపీట వేస్తూ హిందూపురం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపిక, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను నిలిపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ అన్నారు. హిందూపురం పట్టణంలోని వివిధ వార్డుల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రహమత్‌పురంలో ఆటోనగర్ మాజీ అధ్యక్షులు ఇస్మాయిల్, చాంద్‌బాషా, ఆజాద్‌నగర్‌లో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లాల ఆధ్వర్యంలో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో వేణురెడ్డి మాట్లాడుతూ స్థానికంగానే ఉండే దీపికకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామన్నారు.

నామినేషన్‌కు తరలిరండి

హిందూపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక ఈనెల 24న నామినేషన్ వేయనున్నారని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ తెలిపారు. హిందూపురం నియోజకవర్గ చరిత్రలో నిలిచిపోయేలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలివచ్చి ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సమావేశం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రూ.2 లక్షల సాయం



చెక్కు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నవీన్‌నిశ్చల్

హిందూపురం: వైఎస్సార్‌సీపీ కష్టంలో ఉన్న ప్రతి కుటుంబానికి తోడుగా ఉంటుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు బి.నవీన్‌నిశ్చల్ అన్నారు. ఇటీవల హిందూపురం సమీపంలో కోట్నూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నాగేంద్ర కుటుంబానికి తక్షణ సహాయంగా సోమవారం బి.నవీన్‌నిశ్చల్ రూ.2 లక్షలు ఆర్థికసాయం అందించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సునీల్‌కు రూ.1.10 లక్షలు, ఇరువురికి కలిపి రూ.3.10 లక్షల చెక్కును అందజేశారు.

సూపరింటెండెంట్‌గా విజయకుమార్



హిందూపురం: హిందూపురం పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్‌గా విజయకుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ పోస్టల్ సేవలను ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా మరింత మెరుగ్గా సేవలు అందిస్తామన్నారు.

నామినేషన్‌కు తరలిరండి

అమరాపురం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మంగళవారం మడకశిరలో నామినేషన్ వేయనున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు హులుకూరు కాంతరాజు, సంయుక్త కార్యదర్శి వాగేష్, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్‌లు కోరారు. సోమవారం మండలంలోని తమ్మడేపల్లి, హులుకూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో వారు పర్యటించారు.

‘పది’ ఫలితాల్లో సత్తా

- ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- గత ఏడాది కంటే పెరిగిన ఉత్తీర్ణతా శాతం


చందన (591)

శ్రీలేఖ (588)

ధనలక్ష్మీ (586)

రామాంజినేయులు(585)

దర్శన్ (585)

పి.కార్తీక్ (582)

డి. షాజియా (583)

టి.విద్య (581)

సాయికిరణ్ (581)

బి.యువరాజు (581)

భరత్ యాదవ్(575)

హేమంత్ (578)

అనుష (572)

నజర్ ఖోహిద్ (576)

జశ్విత (579)

కె.మహిమ (578)

వై.అనీల్ (577)

మంజునాథ్ (577)

పీ.శ్రీజ (574)

హెచ్. నరేష్ (568)

చరణ్ (568)

హిందూపురం టౌన్: 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించారు. హిందూపురం మండల వ్యాప్తంగా 2,828 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 2,353 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 83.20 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ఎంఈఓ గంగప్ప తెలిపారు. ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ బాలికల గురుకులం విద్యార్థిని పీ.శ్రీజ 574 మార్కులు, మలుగూరులోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ బాలుర పాఠశాలలో భరత్ యాదవ్ 575 మార్కులు, సీ.చెర్లోపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థి మల్లికార్జున 560, ముద్దిరెడ్డిపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థి జశ్విత 579 మార్కులు సాధించారు.

లేపాక్షి: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో లేపాక్షి మండల వ్యాప్తంగా 80.61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నాగరాజు సోమవారం తెలిపారు. మండల వ్యాప్తంగా 557 మంది విద్యార్థులకు గాను 449 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. లేపాక్షి గురుకుల పాఠశాల విద్యార్థి యువరాజు 581 మార్కులు, ఓరియంటల్ పాఠశాల విద్యార్థి సాయికిరణ్ 581 మార్కులు, గురుకుల పాఠశాల విద్యార్థులు వై.అనీల్ 577, కే.మంజునాథ్ 577 మార్కులు సాధించారన్నారు.

అమరాపురం: పదోతరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో అమరాపురం మండల టాపర్‌గా మండలంలోని గౌడనకుంట ఉన్నత పాఠశాల విద్యార్థి కె.మహిమ నిలిచింది. 600 మార్కులకు గాను 578 మార్కులు వచ్చాయి. మండలంలో మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు 626 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 418 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. దీంతో మండలంలో 67 శాతం ఉత్తీర్ణత వచ్చినట్లు మండల విద్యాధికారి రాఘవయ్య తెలిపారు.

అగళి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది టెన్త్ ఉత్తీర్ణత శాతం పెరిగింది. మండల వ్యాప్తంగా మొత్తం 313 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకగా.. 236 మంది ఉత్తీర్ణులయ్యారు.

రొళ్ల: మండలంలోని దొమ్మరహట్టి వద్ద ఉన్న ఏపీఎస్ఆర్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో చదువుతున్న ఎం.చరణ్ 600 మార్కులకుగాను 568 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. అదేవిధంగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో రొళ్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో చదువుతున్న ఎస్.చంద్రశ్రీ 567 మార్కులు, కె.తనుశ్రీ 563 మార్కులు సాధించారు. మండల వ్యాప్తంగా మొత్తం 399 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగ 298 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు.

గోరంట్ల: మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 1015 మంది విద్యార్థులు 10 వతరగతి పరీక్షలను రాశారు. అందులో 817 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గోపాల్ తెలిపారు. గోరంట్ల బాలికల పాఠశాలకు చెందిన మానస 587 మార్కులు సాధించి పాఠశాల టాపర్‌గా నిలిచింది. బూదిలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి నజర్‌ఖోహిద్ 576, మల్లాపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థి నందిని 579 మార్కులు సాధించారు. పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి చందన 591 మార్కులు సాధించింది.

రొద్దం: పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ తెలిపారు. 40 మంది విద్యార్థునులు పరీక్షలు రాయగా 40 మంది ఉత్తీర్ణత పొందినట్లు చెప్పారు. ఎంజేపీ బాలుర పాఠశాలలో 104 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 101 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సానిపల్లి గ్రామానికి చెందిన కేజీ ఆంజనేయులు 585 మార్కులు, బి.హేమంత్ 578, తురకలాపట్నం హైస్కూల్‌లో దర్శన్ 585 మార్కులు సాధించారు.

పెనుకొండ రూరల్: మండల వ్యాప్తంగా 372 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా.. 285 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ సుధాకర్ తెలిపారు. వెంకటగిరిపాళ్యం జెడ్పీ హైస్కూల్‌కి చెందిన పీ కార్తీక్ 582 మార్కులు, గుట్టూరు జెడ్పీ హైస్కూల్‌కి చెందిన హెచ్.నరేష్ 568 , పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్‌కి చెందిన పవన్ కుమార్ 563 మార్కులు సాధించారు.

సోమందేపల్లి: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 80.36 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. చల్లాపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన షాజియా 583 మార్కులు వచ్చాయి.

మడకశిరరూరల్: టెన్త్ ఫలితాల్లో మడకశిర మండలంలో గతం కంటే ఉత్తీర్ణత శాతం పెరిగిందని ఎంఈఓలు భాస్కర్, నరసింహమూర్తి తెలిపారు. మండల వ్యాప్తంగా 1,063 మంది విద్యార్థులకు గాను 895 మంది విద్యార్థులు పాసై 84.19 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

గుడిబండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు పది ఫలితాల్లో ప్రతిభ చూపారని హెచ్ఎం గోవిందప్ప తెలిపారు. 79 మంది విద్యార్థులకు గాను 57 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. మండలానికి చెందిన టి విద్య 581, పి గ్రీష్మ 536, లోకేంద్రనాథ్ మార్కులు 532 సాధించారు.

చిలమత్తూరు: మండలంలో పదో తరగతి పరీక్షలకు 542 మంది హాజరుకాగా 390 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ నాగరాజు తెలిపారు. మండలంలోని టేకులోడు క్రాస్‌లోని మహాత్మాజ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థిని శ్రీలేఖ 588 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది.

పెనుకొండ: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించారు. మండలంలో 547 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 447 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. బోయ పవన్‌కుమార్ 563 , రాజేష్‌నాయక్‌కు 542, మంజులవాణి 508 మార్కులు , ఎం. దివ్యాబాయి 562, వైశాలి 560, రీతికా 533 మార్కులతో ఉత్తీర్ణులయ్యారు.

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ఏపీఆర్ఎస్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి మహేష్‌బాబు 596 మార్కులు సాధించారు. యశ్వంత్ 593, మంజునాథ్ 590 మార్కులు సాధించి సత్తాచాటారు. 89 మందికి 89 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎస్వీ మురళీధర్‌బాబు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



మంత్రి ఉషశ్రీచరణ్ సమక్షంలో పార్టీలోకి చేరుతున్న అమ్మవారిపల్లి వాసులు



పార్టీ పరిశీలకుడు అశోక్‌కుమార్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన టీడీపీ వర్గీయులు

గోరంట్ల: మండల పరిధిలోని కొండాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని కంగారెడ్డిపల్లి, రాంపురం, చలమయ్యగారిపల్లి గ్రామాలకు చెందిన 30 కుటుంబాలు సోమవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. మండల పార్టీ కార్యాలయంలో మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో వారు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగారెడ్డిపల్లి రమణారెడ్డి, రాంపురం వెంకటేశులు, అంజినప్ప, రామప్ప, నరసింహులు, శీనా, గంగాధరప్ప తదితరులున్నారు.

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న పెద్దిరెడ్డిపల్లిలో దాదాపు 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం మంత్రి ఉషశ్రీ భర్త చరణ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరగా ప్రతి ఒక్కరికీ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.

పెనుకొండ రూరల్: మండలంలోని మునిమడుగు పంచాయతీ అమ్మవారిపల్లికి చెందిన 24 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. సోమవారం మంత్రి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా పలు గ్రామాలను సందర్శించారు. ఈ నేపథ్యంలో పలువురు టీడీపీని వీడి మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. అలాగే మండలంలోని అడదాకులపల్లి గ్రామానికి చెందిన పలువురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ పార్టీలో చేరారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని చందకచర్ల ఎస్సీ కాలనీకి చెందిన ఓబుళేష్, గంగాధర్, నరసింహప్ప, హనుమంతరాయప్పతో పాటు 15 కుటుంబాలు టీడీపీని వీడి సోమవారం వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు పోకల అశోక్‌కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు హనుమంతరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరారు. వారికి పార్టీ కండువాను వేసి సాదరంగా ఆహ్వానించారు.

చిలమత్తూరు: మండల కేంద్రానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్సీపీలోకి చేరారు. పార్టీ కార్యాలయంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, మండల కన్వీనర్ రాజారెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అప్పనపల్లి నాగు, నారాయణస్వామి, హరి, కార్తీక్, యశ్వంత్,సురేష్, ఈశ్వర్, కేశవులు,సాయి, వెంకీ,జగదీష్, లక్ష్మీనారాయణ తదితరులు పార్టీలో చేరారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చరణ్‌రెడ్డి



చిలమత్తూరు: టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలోకి చేరుతున్న నాయకులు



టీడీపీ నాయకులను వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి

మడకశిరరూరల్: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్‌రెడ్డి సమక్షంలో సోమవారం వైఎస్సార్‌సీపీలోకి చేరారు. భీమేగౌడు, నారాయణ నాయక్, మూర్తినాయక్, రాజానాయక్, గోవిందా నాయక్ అశ్వత్థప్ప, నాగరాజులకు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

ఐదు నామినేషన్లు దాఖలు

హిందూపురం: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణలు ఊపందుకున్నాయి. సోమవారం పురంలో ఐదు నామినేషన్లు దాఖలు అయ్యాయి. సోమవారం బీఎస్పీ తరుపున ఎం.శ్రీరాములు నామినేషన్‌దాఖలు చేశారు. వెంకటేష్‌రెడ్డి... రెడ్డి జేపీసీ తరుపున నామినేషన్ దాఖలు చేశారు. అలాగే స్వతంత్ర్య అభ్యర్థులుగా జి.లోకేంద్రనాథ్, సుమలత, వి.అనిల్‌కుమార్ తమ నామినేషన్లు దాఖలు చేశారు.

కార్మికుడికి తీవ్ర గాయాలు

మడకశిరరూరల్: మండల పరిధిలోని బుళ్లసముద్రం బస్టాండ్ సమీపంలో సోమవారం చెత్తను తొలగిస్తున్న పంచాయతీ కార్మికుడు నరసింహమూర్తిని ద్విచక్ర వాహనదారుడు ఢీ కొన్నాడు. గాయపడిన నరసింహమూర్తిని హిందూపురం ఆస్పత్రికి తరలించారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



బీటీఆర్ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెనుకొండ: అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను మోసపుచ్చే చంద్రబాబును ప్రజలు నమ్మి మోసపోకూడదని, మాటకు కట్టుబడే జగనన్నను విశ్వసించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ గెలుపుకు కౌన్సిలర్లు అంజలి, షహనాబీ, నందిని, నాయకులు శ్రీరాములు, జయశంకరరెడ్డి, యాసిన్, మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫారూక్‌ఖాన్ సోమవారం ప్రచారం చేపట్టారు. బీటీఆర్ కాలనీ, మారుతీనగర్, దర్గాపేట, సొధాగర్, కొత్తపేట, ఆల్విన్ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం



హాజరైన అశేష భక్తజనం



సీతారాముల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

హిందూపురం: స్థానిక దండు రోడ్డులోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా అర్చకులు స్వామివార్లకు కల్యాణోత్సవం జరిపించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామిజీ హాజరై సీతారాముల కల్యాణం విశిష్టతను తెలియజేశారు.

ఘనంగా జలధి ఉత్సవం



అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను జలధికి తరలిస్తున్న భక్తులు

అమరాపురం: మండల పరిధిలోని వలస గ్రామంలో వెలసిన మారెమ్మదేవికి భక్తులు జలధి ఉత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ఆలయం నుంచి సమీపంలోని వంక వద్దకు తీసుకెళ్లి అక్కడ అమ్మవారికి గంగా పూజ చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పానకం, పెసర బేడల పంపిణీ

పావగడ: పట్టణంలోని వినాయకనగర్‌కు చెందిన దుర్గ సప్లయర్స్ యజమాని, శ్రీరామ భక్త మండలి అధ్యక్షుడు రామకృష్ణ శ్రీరామ పట్టాభిషేకం వేడుకల సందర్భంగా ప్రజలకు పానకం, పెసరబేడలను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోపాల్, రామకృష్ణ, అంజి, మహలింగ, బాలకృష్ణ, తాటప్ప, రాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జ్యోతుల ఉత్సవం



అలంకరణలో ఆంజనేయస్వామి

రొళ్ల: మండల పరిధిలోని గుడ్డగుర్కిలో వెలసిన ఆంజనేస్వామికి సోమవారం ఘనంగా జ్యోతుల ఉత్సవాన్ని నిర్వహించారు. ఉదయం నుంచే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు భక్తిశ్రద్ధలతో స్వామివారికి జ్యోతులు సమర్పించారు.

29న కౌన్సెలింగ్

అమరాపురం: మండల పరిధిలోని హులకూరు గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకుల బాలికల పాఠశాలలో 5వ తరగతిలో చేరడానికి మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం ఈ నెల 29న అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట గురుకుల పాఠశాలలో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. అర్హత సాధించి మెరిట్ ఉన్న వారు హాజరుకావాలని కోరారు.

కర్ణాటక మద్యం పట్టివేత



పట్టుబడిన మద్యాన్ని చూపుతున్న పోలీసులు

హిందూపురం అర్బన్: సరిహద్దు పోలీసుల కళ్లుగప్పి ఓ కారులో మద్యం తరలిస్తుండగా హిందూపురానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. సోమవారం టూటౌన్ సీఐ రియాజ్ అహమ్మద్, సిబ్బంది సూగూరు సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. కర్ణాటక వైపు నుంచి హిందూపురంలోకి కారులో 567 టెట్రా మద్యం ప్యాకెట్లు తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. మేళాపురానికి చెందిన శ్రీనివాసులు, ఆర్టీసీ కాలనీకి చెందిన గోవిందప్పలను అరెస్ట్ చేసి మద్యం ప్యాకెట్లతో పాటు కారును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

వలంటీర్ల రాజీనామా



మడకశిరలో రాజీనామా పత్రాలను చూపిస్తున్న వలంటీర్లు

చిలమత్తూరు: మండలంలోని శెట్టిపల్లి పంచాయతీకి చెందిన 15 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. సోమవారం వారు ఎంపీడీఓ రామ్‌కుమార్‌కు తమ రాజీనామా లేఖలను అందించారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని హరేసముద్రం, భక్తరపల్లి, మణూరు గ్రామ సచివాలయాల పరిధికి చెందిన 30 మంది గ్రామ వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. వారి వెంట వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వైఎస్ రవిశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మూర్తి, సర్పంచ్ కరియన్న, నాయకులు తిమ్మారెడ్డి, నటరాజు తదితరులున్నారు.

గోరంట్ల: మండలంలోని గోరంట్ల మేజర్ పంచాయితీ పరిధిలోని గుమ్మయ్యగారిపల్లి గ్రామానికి చెందిన 13 మంది వలంటీర్లు సోమవారం ముకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామ లేఖలను మండల పరిషత్ ఏఓ సూర్యనారాయణకు అందజేశారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని కల్లుమర్రి పంచాయతీలోని గ్రామ వలంటీర్లు సోమవారం మూకుమ్మడిగా రాజీనామా చేశారు. పార్టీ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, నాట్య మండలి అకాడమీ డైరెక్టర్ శాలిని, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ సమక్షంలో రాజీనామా చేసి పత్రాలను అందజేశారు.

నేడు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్

- హాజరు కానున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

మడకశిర: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్ఎల్ ఈరలక్కప్ప మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యదర్శులు గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీశివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పార్టీ పరిశీలకులు పోకల అశోక్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, మాజీ మంత్రి నరసేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 10 గంటలకే మడకశిరకు చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న మహిళలు

పావగడ: లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 26 న జరిగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని స్థానిక స్వీప్ సమితి అధికారులు విజ్ఞప్తి చేశారు. ఇందులో భాగంగా వెయ్యిమందికి పైగా మహిళలతో సోమవారం సాయంత్రం ఓటు అవగాహనలో భాగంగా కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు.

ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలి

హిందూపురం టౌన్: కార్పొరేట్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్న ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ గంగప్పకు విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు తరుణ్, నరసింహమూర్తి, జశ్వంత్, వేణు, పవన్ తదితరులు పాల్గొన్నారు.